శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక



**నెల్లూరు రూరల్ మార్చి11 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న మంత్రి నారా లోకేష్, ఎంపీ విపిఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇతర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ఎంపీలందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. మంత్రి నారా లోకేష్ తో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 11, (ప్రభాతవార్త)** అమరావతిలోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొదటి రోజు సమావేశంలో నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్ల పాల్గొన్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ కలెక్టర్ల కాన్ఫరెన్స్ జిల్లాలోని అనేక విషయాలు పై కలెక్టర్ శుక్ల ముఖ్యమంత్రి ముందు వర్ణించనున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ ఈ కాన్ఫరెన్స్ లో వివరించనున్నారు.

# ఆడబిడ్డ భవిష్యత్తు సురక్షితంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం





**కావలి, మార్చి 11 ప్రభాతవార్త :** ప్రతి ఆడబిడ్డ భవిష్యత్తు సురక్షితంగా ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడిడ పేర్కొన్నారు. స్థానిక రాజీవ్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్ నుంచి భవిష్యత్ తరాలకు రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. 14ఏళ్ళు పూర్తి చేసి 15వ ఏడాదిలోపు బాలికలకు మాత్రమే ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయబడుతుందని తెలిపారు. ప్రస్తుతానికి క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతున్నాయని మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ దాదాపు 500రకాల వరకు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారని తెలిపారు. పట్టణంలోఅన్ని అర్బన్ హెల్త్ సెంటర్‌లో గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య కేంద్రాలు ఏరియా ఆసుపత్రిలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓ డాక్టర్ బ్రిజిత, అర్బన్ సెంటర్ వైద్యులు డాక్టర్ వివి.మేఘనాథ్‌చౌదరి, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, 9వ వార్డు అధ్యక్షులు తుమ్మల క్రిష్ణ, పలువురు వైద్యాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

## మేయర్ సుజాత



**నెల్లూరు కార్పోరేషన్, మార్చి 11 ప్రభాతవార్త :** నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా రంగంలో ముందుండి విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని నగర పాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత, నగర డిప్యూటి మేయర్ ఎస్‌ఆర్.తహసీన్ ఇంతియాజ్‌లు పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నగర్ సామాజిక సంఘం సేవకుడు మొహమ్మద్‌నయీంఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం కొటమిట్టలో మున్సిపల్ భవనం నందు కార్మికులకు నూతన వస్త్రాలు, ఆహారం, పండ్లు అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని అన్ని రంగాల్లో విశేష ఆదరణ పొందిన మహిళా మణులకు శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మేయర్, డిప్యూటి మేయర్లు మాట్లాడుతూ మహిళా మణులు ప్రముఖ న్యాయవాది రమాదేవి, టిడిపి మహిళా నాయకురాలు కోలగుట్ల శ్రీదేవి, లబ్బైక్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వాన్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఐ రఫి అహ్మద్, 43వ డివిజన్ అధ్యక్షులు జమీర్, జర్నలిస్లు హమీద్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ చొరువ

## సత్యనారాయణపురం భూ సమస్యకు మోక్షం

- ప్రజల సమస్య తీరే వరకు విశ్రమించని నేత
- ఇంటింటికి వెళ్లి శుభవార్త చెప్పిన తాళ్ళపాక అనురాధ
- 308 సర్వే నెంబర్‌కు 22ఏ నుండి విముక్తి
- వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మంత్రి నారాయణ
- మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ రిజిస్ట్రేషన్లకు లైన్ క్లియర్



**నెల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త** –వైద్యం నగరంలోని 5వ డివిజన్ సత్యనారాయణపురం ప్రాంత ప్రజల ఏళ్ల నాటి భూ సమస్యకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ శాశ్వత పరిష్కారం చూపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సర్వే నెంబరు 308 భూములు 22ఏలో చిక్కుకుపోయి, రిజిస్ట్రేషన్లు కాక, బ్యాంకు రుణాలు అందక ఇబ్బంది పడుతున్న వందలాది కుటుంబాలకు మంత్రి కొండంత అండగా నిలిచారు. ప్రత్యేక చొరువతో ఈ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి, రిజిస్ట్రేషన్లకు అనుమతినిస్తూ ప్రభుత్వ జీవో తీసుకురావడంతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ ఇంటింటికి వెళ్లి జీవో పత్రాలను అందజేసి, ప్రజల ముఖాల్లో చిరునవ్వులు నింపారు. చెప్పాడంటే చేస్తారంతే.. మా మంత్రి నారాయణ మా కష్టాలను తీర్చారు అంటూ స్థానికులు జేజేలు పలికారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయం సంస్థ డైరెక్టర్, జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్



**గూడూరు, మార్చి 11, ప్రభాతవార్త** పట్టణంలోని గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయం సంస్థ డైరెక్టర్ మగతాల పద్మజ, ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయం డైరెక్టర్ మగతాల పద్మజ, ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రంథాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని అందులో భాగంగా పర్యటన చేస్తున్నామని అదే విధంగా ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రజా ప్రతినిధుల అందరి సహకారంతో, అనేక మంది డోనర్స్ సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధి చేసి రీడర్స్ కి మంచి సౌకర్యాలు కల్పించేవిధంగా మరియు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే యువతకి ఉపయోగపడే విధంగా ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయం సెక్రెటరీ కుమార్ రాజా మరియు సిబ్బంది ఉన్నారు.

# పేదవాడి ఆరోగ్యానికి రక్షణగా సియంఆర్‌ఎఫ్



**రాపూరు, మార్చి 11, ప్రభాతవార్త** రాష్టంలోని పేదవారి ఆరోగ్యానికి రక్షణగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తున్నట్లు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ తెలిపారు. బుదవారం రాపూరులోని తెలుగుగంగ అతిధిగృహంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాపూరు మండలంలోని పలువురికి మంజూరైన సియంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో వైద్యం కోసం పెద్ద,పెద్ద ఆసుపత్రిలలో చికిత్స చేయించుకోని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలను గుర్తించిన రాష్ణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి అండగా నిలవాలన్నసంకల్పంతో అటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పార్టీలకు అతీతంగా మనవతా కోణంలో ప్రతి ఒక్కరికి సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు కోండ్లపూడి రాఘవ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, తిక్కమనేని ప్రసాద్ నాయుడు, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, నరేష్, ఖజా మోహీద్దిన్, దందోలు హరికృష్ణా రెడ్డి, పుల్లయ్య, రమేష్ తదితరులున్నారు.

# బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ పిహెచ్‌సిలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వ్యాధి వచ్చాక చికిత్స కోసం ఇబ్బంది పడడం కంటే రాకుండా ముందుగానే నివారించుకోవడం ఉత్తమమని సూచించారు. క్యాన్సర్ నివారించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్‌పివి వ్యాక్సిన్ ఒక గొప్ప రక్షణ కవచమని అన్నారు. 14 సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలందరు హెచ్‌పివి టీకా తీసుకోవడానికి అర్హులని తెలిపారు. వ్యాక్సిన్ వేసిన బాలికలకు ఆన్‌లైన్ ద్వారా సర్టిఫికేట్ కూడా అందజేస్తామని తెలిపారు. అలాగే హాస్పటల్ ప్రాంగణంలో ఆమె మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి సుజాత, హెచ్‌పివి వ్యాక్సినేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అమరేంద్రనాద్‌రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరీ, జొన్నవాడ హాస్పటల్ మెడికల్ ఆపీసర్లు డాక్టర్ అహ్మద్‌బాబు, డాక్టర్ వినయ్‌కుమార్, బుచ్చిరెడ్డిపాళెం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, జొన్నవాడ గ్రామ సర్పంచ్ పెంచలయ్య, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా, మున్సిపల్ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, బొర్రు రాము, మినగల్లు సర్పంచ్ బొర్రుపూజిత, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ సుధాకర్ పలువురు టిడిపినాయకులు కార్యకర్తలు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# నెల్లూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి వినూత్న విధానం

- వన్ మంత్, వన్ విలేజ్, ఫోర్ విజిట్స్
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో నెల్లూరు మోడల్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసలు
- కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించిన సీఎం



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 11, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా వన్ మంత్ – వన్ విలేజ్ – ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రూపొందించిన ఈ వినూత్న విధానం ద్వారా గ్రామ స్థాయిలోనే భూ వివాదాలను గుర్తించి, దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ విధానంలో భాగంగా ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఒక నెలలో నాలుగు విడతలుగా అధికారులు గ్రామానికి వెళ్లి ప్రజల భూ సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. భూ రికార్డులు, మ్యూటేషన్లు, సాదాబైనామా, డీకేటీ పట్టాలు, హౌస్ సైట్స్ వంటి అంశాలపై వస్తున్న ఫిర్యాదులను సమగ్రంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోంది. ఇప్పటి వరకు భూ సమస్యల పరిష్కారంలో ప్రజలు పలుమార్లు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి రావడం, సమస్యలు కోర్టులకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఈ విధానం తగ్గిస్తుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే త్వరితగతిన సమస్యలకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు.ఇప్పటివరకు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో జిల్లాలో మొత్తం 110 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, అందులో 26 గ్రామాల్లో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయి. మిగిలిన గ్రామాల్లో కూడా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా భూ వివాదాలు తగ్గడంతో పాటు ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించే ఈ విధానం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయదగిన మంచి మోడల్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సీఎం సూచించారు.

# సర్వేపల్లి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్‌తో అభివృద్ధి పనులు
- బాలికలను విద్యాపరంగా ప్రోత్సహించేలా సైకిళ్ల పంపిణీ చేపట్టాం
- యువగళం స్ఫూర్తితో చేపట్టిన మా సంకల్పానికి ఎస్ఈఐఎల్ కంపెనీ సాయం తోడైంది
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మార్చి 11, ప్రభాతవార్త** సర్వేపల్లి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముత్తుకూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేసిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముత్తుకూరు మండల టీడీపీ నేతలు, విద్యార్థినులు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కోటంరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో సమూల మార్పులు తెస్తున్నారన్నారు. లోకేష్ బాబు కృషికి తోడుగా మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముత్తుకూరు మండలంలోని ఆరు హైస్కూళ్లలో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు 351 సైకిళ్లు అందజేశామన్నారు. ఎస్ఈఐఎల్ కంపెనీ 1841 హీరో సైకిళ్లను సీఎస్ఆర్ నిధులతో అందించిందన్నారు. యువగళం పాదయాత్ర సాగిన 3132 కిలోమీటర్లకు గుర్తుగా అన్ని సైకిళ్లను విద్యార్థులకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మరో 1300 సైకిళ్లను కూడా సమకూర్చుకుని విద్యార్థులకు అందజేస్తాం ప్రస్తుతం జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 8,9 తరగతులు చదువుకుంటున్న విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. బాలికలు వివిధ కారణాలతో విద్యకు దూరమవుతూ డ్రాపవుట్లుగా మిగులుతున్నారని, వారిని స్కూళ్లకు వెళ్లేలా ప్రోత్సహించేందుకు ఈ సైకిళ్లు కూడా కొంతమేర దోహదం చేస్తాయని భావిస్తున్నామన్నారు. ఎస్ఈఐఎల్ కంపెనీ విద్య, వైద్యపరంగానే కాకుండా పేదరిక నిర్మూలనకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టడం సంతోషమన్నారు. ముత్తుకూరు హైస్కూలును బీపీసీఎల్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.7 కోట్లతో ఆదర్శ పాఠశాలగా నిర్మించే ప్రయత్నంలో ఉన్నామన్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.3.80 కోట్లతో వెంకటాచలం వద్ద స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మించాలని కోరామన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం స్థానికంగా ఉండే ప్రజలు గ్రామాలను ఖాళీ చేయడంతో పాటు భూములు, ఇళ్లు కోల్పోయారు, కాలుష్యాన్ని కూడా మన ప్రజలే భరిస్తున్నారని, ప్రతి కంపెనీ తమ నికర ఆదాయంలో 2 శాతం సీఎస్ఆర్ నిధులుగా ఖర్చు చేయాలని, ఆ నిధులను మన ప్రాంతంలోనే ఖర్చు చేయాలని వారిని కోరుతున్నామని తెలిపారు. సానుకూలంగా కూడా స్పందిస్తున్నారని, కృష్ణపట్నం, ముత్తుకూరు పంచాయతీలను అదానీ కృష్ణపట్నం పోర్టు దత్తత తీసుకుందన్నారు. ముత్తుకూరులో స్పోర్ట్ స్టేడియం నిర్మించడంతో పాటు శ్మశానంలో వసతుల కల్పన, తదితర పనులు చేపడుతున్నారు. కృష్ణపట్నంలోని తుఫాన్ షెల్టర్‌ను స్కిల్ డెవలప్మెంట్ సెంటరుగా మార్చి కుట్టుశిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా మిషన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. పామాయిల్ కంపెనీలు 10 గిరిజన కాలనీలను దత్తత తీసుకుని వసతులు కల్పించడంతో పాటు పేదల ఆర్థికాభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను కూడా సద్వినియోగం చేసుకుని సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఈదురు రామ్ మోహన్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానం చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, సర్వేపల్లి ఐటీడీపీ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, జాతీయ మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీ వల్ల నన్నం దీనయ్య, పసుపులేటి గోవిందయ్య, బొలిగార్ల శ్రీనివాసులు, అక్కయ్య గారు ఏడుకొండలు, వాకాటి చంగయ్య, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నడవడి ముత్యం గౌడ్, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమిట్టపై కొలువుతీరిన పోలేరమ్మ



**చిల్లకూరు, మార్చి 11, ప్రభాతవార్త** తూర్పు కనుపూరు గ్రామంలో జాతర ప్రారంభమై 2వ రోజు బుధవారం గంగమిట్ట పై పోలేరమ్మ తల్లి కొలువుదీరారు. మంగళవారం రాత్రి సిద్ధవరం గ్రామంలో పుట్టినిల్లు అయినటువంటి కుమ్మరి ఇంట పోలేరమ్మ అమ్మవారిని బంక మట్టితో ప్రతిష్టించిన ప్రతిమను అత్తగారిల్లు అయినటువంటి చాకలి ఇంటికి తీసుకువచ్చారు. అనంతరం అక్కడ నుండి బాల గురునాథ స్వామి ఆలయానికి చేరుకుంది. అక్కడ గణాచారి అమ్మవారికి ఆభరణాలు అలంకరించి ఒబ్బాయిమిట్టకు తీసుకొచ్చారు. అక్కడ ఒబ్బాయి సింహాద్రి, అన్నాడశెట్టి కుటుంబాలు సాంప్రదాయంగా గురునాథ స్వామి, అంకమ్మ, సిద్ధలయ్య విగ్రహాలతో పాటు పోలేరమ్మకు ఎదురు కుంభం పోసి నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామ పొలిమేరలో ఓ వ్యక్తి అమ్మవారును నెత్తినపెట్టుకొని నడుచుకుంటూ వస్తుంటే పిల్లలు లేని మహిళలు చీరలు పంచి నడకోకల మీదుగా గణాచారి ముందు నడుచుకుంటూ పోతుంటే వెనక అమ్మవారు వచ్చింది. మహిళలు, వృద్ధులు నడకోకలను పరచడంతో వారిని దాటుకుంటూ వచ్చారు. అమ్మవారు పొలిమేర వచ్చేంత వరకు ఎదురు కుంభాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయం దక్షిణ ద్వారం గుండా వచ్చి ముత్యాలమ్మకు కనిపించకుండా ఉత్తర ద్వారం గుండా వెళ్లి గంగమిట్టపై కొలువుతీరింది. కుంభం పోసి ఆడగొర్రెను నైవేధ్యంగా సమర్పించారు. అనంతరం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తాటాకు గుడిసెలో పోలేరమ్మ కొలువుదీరింది. అక్కడ నుండి జాతర ఊపందుకుంది. ముత్యాలమ్మ వారికి రాత్రి ఉయ్యాల సేవ నిర్వహించారు.

**నేటి కార్యక్రమాలు..** గురువారం ఉదయం యార, గురునాధ స్వామి, అంకమ్మ దేవతల ఉత్సవం, గొల్లల వేడుకలు నిర్వహిస్తారు. అమ్మవారు బంగారు చీర అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం ఆధాని కృష్ణపట్నం పోర్టు వారు భక్తుల వినోదం కోసం గొప్ప సినీ పాట కచ్చేరి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉచిత ప్రసాదాలు వితరణ చేస్తారు.





**భక్తులకు ఆకర్షణగా నిలిచిన ముత్యాలమ్మ**

ముత్యాలమ్మ అమ్మవారిని ప్రత్యేక పూలాలంకారంతో దర్శనమివ్వడంతో భక్తులను ఆకట్టుకుంది. ఆలయం లోపల 10 అవతారాలలో అమ్మవారిని, వివిధ పుష్పాలతో ఏర్పాటు చేయడం ప్రత్యేకంగా నిలిచింది. భక్తులు వెయ్యి కళ్ల కుండలు నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆలయం పై కోడిపిల్లలు, ఎర్రగడ్డలు, మిరియాలు, ధాన్యం చల్లుతూ మొక్కులు చెల్లించుకున్నారు. దాతల సహకారంలో మంచినీళ్లు, మజ్జిగ, ప్రసాదాలు, అంబలి భక్తులకు పంపిణి చేసారు.

**భారీ బందోబస్తు..** గూడూరు ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ పర్యవేక్షణలో, రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ సురేష్ బాబుల ఆధ్వర్యంలో 1200 మందితో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తులు ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అదే విధంగా ఎన్నడూ లేని విధంగా బాంబు స్వాడ్‌తో పాటు డ్రోన్ ద్వారా ఆకతాయిలను, పేకాట, డైమాండ్ డబ్బా, గుండాటను గుర్తించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. భక్తుల కోసం మెడికల్ క్యాంప్ ఏర్పాటు, 108, 104 వాహనాలు, ఉచితంగా మజ్జిగ, నీళ్ల ఏర్పాటు, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను కూడా అందిస్తున్నామన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం ముమ్మరంగా చేపడుతున్నారని, జాతరలో మద్యం ఎక్కడా విక్రయించకుండా ప్రశాంతంగా జరగాలని ఎస్పి అజితా వేజెండ్ల ఆదేశాలతో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య సూచనలతో జాతర నిర్వహిస్తున్నారు.

## బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్



**సీతారామపురం మార్చి 11 ప్రభాతవార్త :** భవిష్యత్తులో అమ్మాయిలకు గర్భ క్యాన్సర్ రాకుండా నివారించే ప్రక్రియలో భాగంగా 14 నుండి 15 సంవత్సరాల వయస్సుల అమ్మాయిలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్లు నిఖిల్, నరేంద్ర్ లు తెలిపారు. బుధవారం 17 మంది అమ్మాయిలకు స్థానిక ,ప్రాథమిక,ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పి వి వ్యాక్సిన్ వేయించారు.హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణి కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని మేనేల 31 వ తేది వరకు వ్యాక్సినేషన్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి బాగ్యమ్మ,మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి ,ఎంఇఒ మస్తాన్ వలి, కేజీబివి పాఠశాల ప్రిన్సిఫల్ ఎస్‌కె షాహిదా ,సీతారా మపురం జడ్‌పిఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ఆషా కార్యకర్తలు పాల్గోన్నారు.

## తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురండి

**– నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**ముత్తుకూరు, మార్చి 11, ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుంచి కష్టపడి చదవి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సర్వేపల్లి శాసన సభ్యులతో ఆయన కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ఎస్ఈఐఎల్ కంపెనీ సహకారంతో విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి ఎవ్వరు వచ్చినా సంపాదనే ధ్యేయంగా ముందుకెళ్తారని, ఉన్న ఆస్తులను అమ్ముకుని జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన వారు ఎవరైనా ఉన్నారంటే అది సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ఉన్నారన్నారు. సారా ఉద్యమం నుంచి అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల అభ్యుదయానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులను పాదాల మొక్కి ఏ పనికి వెళ్లినా విజయం సాధిస్తారని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి బిడ్డలను ప్రయోజకులుగా చేయాలని ఆశపడతారని ఆ ఆశను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపైన ఉందన్నారు. తాను కూడా చిన్నతనంలో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని విద్యార్థినీలకు తెలిపారు.

## జిల్లాలో ధాన్యం ధరలు తగ్గించే కుట్ర జరుగుతుంది

**– బీజేపీ నేత మిడతల రమేష్**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 11, ప్రభాతవార్త :** ఇరాన్ యుద్ధం సాకుగా తక్కువ ధరలకు మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు రైతులు నష్టపోకుండా చూడాలని, కలెక్టర్ కార్యాలయం ఏవో శ్రీనివాసులకి బిజెపి నేతలు మిడతల రమేష్. కందికట్ల రాజేశ్వరిలు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వరి కోతలు విస్తారంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన బిపిటి రకానికి మద్దతు ధర లభించడం లేదని, కొనుగోలు కేంద్రాలలో గోతాలు లేని సిబ్బంది లేని కారణాలతో రైతులు మిల్లర్లకు దాన్యం అమ్ముకోవాల్సిన వాస్తవ పరిస్థితి స్పష్టంగా కనబడుతుందని, జిల్లాలో 90 శాతం మిల్లులలో డ్రయర్లు ఉన్నాయి, అయినా మిల్లర్లు కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతం సాకుగా చూపి పుట్టికి 1000 రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ఇరాన్ యుద్ధం వలన ధాన్యం ధరలు ఇంకా పతనమవుతాయని గ్లోబల్ ప్రచారం ఊపందుకుంది. గత సంవత్సరం పుట్టికి 6000 రుపాయిలు రైతులు నష్టపోయారు. ఈ సీజన్లో మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందిని ప్రభావితం చేసి మద్దతు ధర కంటే తక్కువ రేటుకు రైతులే విక్రయించుకునే కుట్ర జరుగుతుంది. జిల్లా అధికార యంత్రాంగం ఏ ఒక్క రైతు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జేడి సత్యవాణికి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులకి బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు. అల్లూరు నాగేంద్ర సింగ్, విజయశ్రీ, ఆదినారాయణ, రాములు, నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సమావేశంలో ఉదయ్ భాస్కర్



**విడవలూరు, మార్చి 11 ప్రభాతవార్త :** వైసీపీ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ పార్టీ రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సమావేశం బుధవారం కాకినాడలో నిర్వహించారు. మాజీ మంత్రి, వైసీపీ పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాలు,రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు సూచనల మేరకు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం చౌక చర్ల గ్రామానికి చెందిన వైసీపీ కోవూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు ఎంపీటీసీ అనపల్లి ఉదయ్ భాస్కర్ రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సమావేశానికి హాజరు కావడం జరిగింది.రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలి,ఆయా నియోజకవర్గాలలో ఎస్సీలకు వైసీపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. వైసీపీ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు అమూల్యమైన సందేశాలు వివరించినట్లు ఉదయ్ భాస్కర్ తెలిపారు.

## గర్భకోశ క్యాన్సర్ నివారణకు ఆడపిల్లలకు టీకాలు తప్పనిసరి



**విడవలూరు, మార్చి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 ఏళ్ల నిండిన ఆడపిల్లలకు హెచ్ పి వి గర్భకోశ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ కార్యక్రమం డాక్టర్.హరికృష్ణ,కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. డాక్టర్లు మాట్లాడుతూ ఆడ పిల్లలు దరూ గార్నిల్ 4 వ్యాక్సిన్ ఒక డోస్ తప్పని సరిగా వేసుకోవాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచితంగా దొరుకుతుందని వారు అన్నారు. 1415 ఏళ్ల నిండిన బాలికలకు గర్భకోశ క్యాన్సర్ నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమార్, ఈస్టన్ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వైద్య సిబ్బంది భవాని తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు



**కొడవలూరు,మార్చి11 ప్రభాతవార్త:** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి మరియు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడ్డానికి జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యం లారీలను పర్యవేక్ష చేయుటకు ప్రత్యేక అధికారులు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హైమావతి, వీఆర్వో సురేష్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల



**రాపూరు, మార్చి 11, ప్రభాతవార్త :** భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ ఆడబిడ్డలకు క్యాన్సర్ సోకకుండా ముందస్తుగా ఇస్తున్న హెచ్‌పివి వ్యాక్సిన్‌ను బుధవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ రాపూరులో ప్రారంభించారు.వేపినాటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ యం.ప్రమీలా రాజకుమారి,డాక్టర్ వి.వి. సూర్యచంద్రుడ్, పార్టీ నాయకులతో కలసి ఈ వ్యాక్సిన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆడపిల్లల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలనే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలతో ఆడబిడ్డలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఈ టీకాను వేయడం జరుగుతుందని 14 సంవత్సరములు నిండి 15 సంవత్సరాల లోపు ఆడబిడ్డలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరు ఈ వ్యాక్సిన్‌ను వారి ఆడబిడ్డలకు వేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గురువారం నుండి రాపూరు మండలంలో ఈ వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ బ్యాంకు ఛైర్మన్ దందోలు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు కొండ్లపూడి రాఘవ రెడ్డి, నల్లపరెడ్డి వెంకటరమణా రెడ్డి, తిక్కమనేని ప్రసాద్ నాయుడు, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, షేక్ ముక్తియార్, పఠాన్ ఖాన్ బాషా, నరేష్, ఖాజామొహిద్దీన్, హెల్త్ సూపర్వైజర్ పోలు కిశోర్ కుమార్ తదితరులున్నారు.

## వరి పంటలో తెగుళ్లు వాటి నివారణపై రైతులకు అవగాహన



**సైదాపురం, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో అగ్రికల్చర్ ఏడీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించారు. అనంతరం వరి పంటల్లో వచ్చే తెగుళ్ళు, పురుగులు వాటి నివారణపై చర్యలకు సంబంధించి రైతులకు చాట్స్ ఇచ్చి అవగాహన కల్పించారు. రానున్న సీజన్‌కు సంబంధించి రైతులు పండించే పంటలు, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్‌కు సంబంధించిన మొక్కల్లో వచ్చే తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు వెంటనే చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు వారి మొబైల్‌లో ఫార్మర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం సైదాపురంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం



**వింజమూరు, మార్చి 11, ప్రభాతవార్త :** మహిళల్లో పెరుగుతున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వింజమూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు కలిసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చాకలికొండ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ 14 ఏళ్లు నిండిన 15 ఏళ్ల లోపు ఉన్న ఆడ పిల్లలకు ఈ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేతా మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో శారీరక రుగ్మతలు, క్యాన్సర్ కేసులు పెరుగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందించడం శుభపరిణామమన్నారు. చిన్న వయసులోనే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అడ్డుకోవచ్చని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, మధు, డాక్టర్ మస్తాన్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకట సుబ్బయ్య, సక్కుబాయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత



**వింజమూరు, మార్చి11, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 16వ తేదీ నుండి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి కిట్టును జనసేన నాయకులు వెంకీ గవ్వల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నా వంతు నా సేనా రాష్ట్ర కమిటీ మెంబర్ బోగినేని కాశీ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాశీరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది అని, విద్యార్థులు తమ ప్రతిభను పరీక్షల్లో చూపించి మంచి మార్కులు సాధించే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజ ఆడల్లో మా వంతుగా సేవ చేసే భాగ్యం కలిగినందుకు చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్య ఒక్కటే ప్రామాణికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకూరి రసూల్, ఉపాధ్యాయులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్



**ఉదయగిరి, మార్చి 11, ప్రభాతవార్త :** శుభమస్తు షాపింగ్ మాల్ నెల్లూరు వారు వితరణ చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఉదయిరి ఆర్‌టీసీ డిపో అధికారులు, నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి సహకారంతో బుధవారం ఉదయగిరి ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణంలో నెల్లూరు జిల్లా జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభమస్తు షాపింగ్ వాళ్ళ నాన్న ఉదయగిరికి చెందిన వారని ఆయన సహకారంతో గూడూరు ఉదయగిరి డిపోలలో ఆర్వో ప్లాంట్‌లలో నిర్మించామని అన్నారు. రాజ్యసభ సభ్యులు ఈద మస్తాన్‌రావు రూ.10లక్షల రూపాయలుఇచ్చి ఆర్టీసీకి ఏమైనా చేయమని అడిగారని వాటితో ఎనిమిది డిపోలలో ఆర్వో ప్లాంట్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. నూటికి 80శాతం మంది పేదలకు సేవ చేసే ఏకైక సంస్థ ఆర్టీసీ అని శ్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం అందజేస్తున్నామని అలాగే దివ్యాంగులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు వాళ్ళు రాసే పరీక్ష కేంద్ఆనికి ఆర్టీసీ బస్సులను ఉచితంగా రవాణా చేస్తున్నారని అటువంటి సేవలు చేయడం వెనుక ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆర్టీసీ పెట్టుకుని పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులతో పాటు స్థానిక డిపో అధికారులు, యూనియన్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ టీకాలు ప్రారంభం



**కావలి, మార్చి 11 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఏపి కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వేల్ఫేర్ నెల్లూరు జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుజాత ఆదేశాల మేరకు సర్వయపాలెం వైద్యధికారి డాక్టర్ పి.ప్రతిమ అధ్వర్యంలో బుధవారం గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడునెలల పాటు ఈ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రతిరోజూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరుగుతుందని తెలిపారు. డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పి.బ్రిజిత, డిప్యూటి ఎంపిడిఓ చేవూరు శ్రీదేవిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఒక్కో టీకా రూ.4వేలు అవుతుందని రాష్ట్రప్రభుత్వ దీనిని ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కోనలో నృసింహుని అన్న ప్రసాదానికి రూ. 1 లక్ష విరాళం




**రాపూరు, మార్చి 11, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి బుదవారం తెలంగాణా రాష్టానికి చెందిన స్వామి భక్తులు రూ. 1 లక్ష రూపాయిల విరాళాన్ని దేవస్థానం సిబ్బందికి అందజేశారు. తెలంగాణా రాష్టం, హైదరాబాదుకు చెందిన దండు చిన్న హనుమా రెడ్డి, దండు అయ్యప్ప రెడ్డిలు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి అన్నదానానికి రూ. 1లక్ష విరాళాన్ని దేవస్థానం సిబ్బందికి ఆందజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు స్వామి వారి శేషవస్త్రం,ప్రత్యేక దర్శనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది వెంకటసుబ్బయ్య, హరిష్, దయాకర్ రెడ్డి తదితరులున్నారు.

## పెట్రోల్ బంక్‌లు మూతవేసి వారిపై చర్యలు తీసుకోవాలి



**కావలి, మార్చి 11 ప్రభాతవార్త :** పెట్రోల్ బంకులు మూతవేసి వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఆర్‌డిఓకి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. జిల్లాలో పెట్రోల్, డీజల్ కొరత సృషిటంచి రహస్యంగా ఇతర వాహనాలకు అమ్ముకొంటూ కృత్రిమ కొరతను స్రుష్టిస్తున్నారని తెలిపారు. బోగోలు మండలం తిప్పపై బాగం నుంచి కావలి వరకు ఇరువైపులా పెట్రోల్‌బంకులు మూసివేసి తాళ్ళుకట్టి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని తెలిపారు. వాహనదారులు పెట్రోల్, డీజలు లేక ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు. ఈ విషయంపై జువ్వెలదిన్నెకు రానున్న మంత్రి నారా లోకేష్‌బాబు దృష్టికి తీసుకొని వెలుతామని తెలిపారు. వంద ఎకరాలు నాశనం చేసే గ్రావెల్ తవ్వకునేవారిపై మైనింగ్‌శాఖ చర్యలు తీసుకోవాలని ఆయనయు తెలియపరచనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల బాపట్ల సత్యవతమ్మ, జరుగుమల్లి విజయరత్నం, కె.నరసింహులు, జయమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## ఆలయాలకు మైక్‌సెట్‌లు వితరణ



**సైదాపురం, మార్చి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్‌వైజీ పాళెం గ్రామంలో ఉన్న రెండు శివాలయం ఆలయాలకు బెంగుళూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరిరాజు శంకర్‌రాజు, కళ్యాణమ్మ దంపతులు సుమారు రూ.1.06లక్షలు విలువ చేసే మైక్‌సెట్‌లను గ్రామస్తులకు అదే గ్రామానికి చెందిన వైసీపీ జిల్లా కార్యదర్శి గుంటమడుగు శ్రీనివాసరాజు అభ్యర్థన మేరకు దాత సోదరుడైన దాసరిరాజు కోటేశ్వరరాజు సమక్షంలో గ్రామస్తులకు అందించారు. కోటారెడ్డి, గంగాధర్, దామోధర్, సురేష్, చెంచయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు నిలిపివేత



**వింజమూరు, మార్చి 11, ప్రభాతవార్త :** వింజమూరులోని జీబీ కేఆర్ ఎస్ టీ కాలనీ సమీపంలో పొలంలో చేపడుతున్న ఇంటి నిర్మాణం పనులను బుధవారం తహసీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో, సర్వేయర్ ఆ ప్రాంతానికి వెళ్లి నిర్మాణం పనులను పరిశీలించి వారి వద్ద నున్న భూమికి సంబంధించిన దృవపత్రాలను పరిశీలించారు. ప్రస్తుతం సర్వే నంబర్ 847/1,/2 సర్వే నంబర్లలో ప్రభుత్వ భూమిగా నమోదు అయినందువలన పనులను ఆపి భూమికి సంబంధించిన పత్రాలను తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి పరిశీలించుకోవాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ హరి, వీఆర్వో తిరుపతయ్య, సయ్యద్, శిరీష బేగం తదితరులు ఉన్నారు.

## మార్చి 22న 240 అభివృద్ధి పనులకు శ్రీకారం - ప్రజలే ప్రారంభకులు: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్ మార్చి11 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 240 అభివృద్ధి పనులకు మార్చి 22వ తేదీన ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహిం చనున్నట్లు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ప్రజలే ప్రారం భకులుగా ఉండేలా స్థానిక ప్రజలను ఎక్కడికక్కడ కూటమి నాయకులు ఆహ్వానిం చాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషి చేస్తున్నారని గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.కూటమి నాయకులు అందరూ కలసికట్టుగా పనిచేసి నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లకు బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి కార్యక్రమంలో కూటమి నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ వారిని భాగస్వాములుగా చేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లకు జనసేన నాయకులు సయ్యద్ అజాద్ జమీర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో మేకపాటి పరామర్శలు



**జలదంకి, మార్చి11, ప్రభాతవార్తః** వైసిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాలరెడ్డి బుదవారం జలదంకి మండలంలోని పలు గ్రామాలలో పార్టి నాయ కులను పరామర్శించాడు.ముందుగ మండల కేంద్రమైన జలదంకిలో మహిళానాయకురాలు తిప్పారెడ్డి ఇందిరమ్మను పలకరించాడు.ఇటీవల ఆమె అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో చికిత్స పొంది జలదంకికి విచ్చేసిన సందర్భంగ మేకపాటి ఆమెను పరామర్శించాడు.ఆరోగ్య స్థితిగతులపై ఆరాతీశాడుజాగ్రత్తలు తీసుకోవాలని సూసించాడు.అనంతరం సోమ వరప్పాడు పార్టి నేత చంద్రారెడ్డి నివాసానికి వెళ్ళాడు.ఆయన కూడ ఆరోగ్యం సరిలేక చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఈనేపద్యంలో మేకపాటి చంద్రారెడ్డిని పరామర్శించాడు.యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నాడు.అనంతరం మేములపాడు పంచాయపరిదిలోని కోదండరామపురం సర్పంచ్ బివి క్రిష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగ కలశారు.ఇటీవల క్రిష్ణారెడ్డి కుమారుడి వివాహం అయిన నేపద్యంలో ఆయన కుటుంబ సభ్యుల తో ముచ్చటిం చాడు. అనంతరం తిమ్మసముద్రంలో రావి రమేష్ నివాసానికి వెళ్ళి ఆయన కుమారుడి ఉత్తరక్రి యల్లో పాల్గొన్నాడు.యువకుడి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నాడు .చిత్రపతం వద్ద నివాళు లర్పించాడు .రమేష్ సోదరుడు రావి ప్రసాద్ కేశవరం పంచాయతి సర్పంచ్,మరియు వైసిపిమండల ముఖ్య నేత.పార్టి మండల అద్యక్షుడు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,జటిపిటిసి మేదరమెట్ల శివలీలమ్మ,జగ్గయ్య నాయు డు, పాలవల్లి మాలకొండారెడ్డి,శ్రీదర్‌రెడ్డి,పులిమి బాబుల్‌రెడ్డి,దేవరపల్లి రఘురామిరెడ్డి,దేవరపల్లి మదుసూదన్‌రెడ్డి,వాసుపల్లి పద్మనాభరెడ్డి,తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## సురక్షిత సముద్ర స్నానాలు, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



**కావలి, మార్చి 11 ప్రభాతవార్త :** విశాఖపట్టణం రేంజ్ ఎఫ్ఎసి కోస్టల్ సెక్యూరిటి పోలీస్ గోఫినాథ్‌జెట్టి ఉత్తర్వుల మేరకు అడిషనల్ ఎస్‌పి మధుసూదన్‌రావు ఆదేశాల మేరకు డిఎస్‌పి బాలిరెడ్డి పర్యవేక్షణలో ఇసుకపల్లి మెరైన్ సిఐ వి.శేషయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.జానకి రామిరెడ్డి, సిఎస్పిఎస్‌వివి.క్రిష్ణ పి.రమేష్ ఇసుకపల్లి సిబ్బందితో కలసి బుధవారం వశిష్ట జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సముద్రతీర పరిరక్షణ కోస్టల్ సెక్యూరిటి వారి విధులు బాధ్యతలు తెలియజేశారు. అంతేకాకుండా సముద్ర స్నానాలు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రంలో కళాశాల డైరెక్టర్ సురేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ ఎండి అల్తాఫ్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పసుపులేటి క్రిష్ణ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి 11 ప్రభాతవార్త :** కావలి 9వ వార్డు అరటితోటకు చెందిన టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు పసుపులేటి పద్మావతి భర్త పసుపులేటి క్రిష్ణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్షియాబేగం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలు



**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆయన అడుగుజాడల్లో జనసైనికులు ముందుకు సాగుతున్నారని కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. కోవూరు పంచా యతీ పరిధిలోని గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా కిట్‌లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా మా అధినేత పవన్‌కళ్యాణ్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ఆయనపై ఉన్న అభిమానంతో ఆయన ఆలోచనల్లో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం చేస్తూనే ఉంటామన్నారు. విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయిని ఇందిరాదేవి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మున్వర్, మండల అధ్యక్షుడు అల్తాఫ్, జనసైనికులు పవన్‌కుమార్, సాయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పిహెచ్‌సిలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభం



చేజర్ల మార్చి 11 ప్రభాతవార్త : మండలకేంద్రమైన చేజర్లలలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్నిబుధవారం ప్రారంబి ,ంచారు. పిహెచ్‌సి వైద్యాధికారులు అధికార పార్టీ నాయకుల ఆద్వర్యంలోహెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా వైద్యాధి కారిమాట్లాడుతు బాలికలకు వారి తల్లిదండ్రులకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ గురించి అవగాహన కల్పించా మన్నారు. 14 వ సంవత్సరం పూర్తి అయి 15 సంవత్సరం లోపు వయస్సు వున్న ఆడపిల్లల ందరికి వ్యాక్సి నేషన్‌చేయడం జరుగుతుందన్నారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా రక్షణ కల్పిస్తుందని తెలియజేశారు.ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలందరు తప్పని సరిగా హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలోగర్బాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా ముందస్తుగా ఈ హెచ్‌పివి వ్యాక్సిన్ చేస్తున్నారని ప్రతిఒక్కరు వ్యాక్సినేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది.ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాలు పరిశీలన : శాస్త్రవేత్తలు డాక్టర్ వినీత



విడవలూరు, మార్చి11 ప్రభాతవార్త:మండల కేంద్రానికి చెందిన దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి రైతు సాగు చేసినటువంటి వివిధ రకాల నూతన వరి వంగడాలను వ్యవసాయ పరిశోధన స్థానం నెల్లూరు శాస్త్రవేత్తలు డాక్టర్ వినీత, బ్రీడర్ డాక్టర్ శ్రీ లక్ష్మీ ౖ పరిశీలన చేశా రు. ముఖ్యంగా మారుతేరు రకాలైన ఎంటీయూ 14 26, ఎన్‌ఎల్ఆర్ 3648 రకాలను పరిశీలించి వాటి యొక్క వివిధ లక్షణాలు అనగాఎత్తు, పిలకల సంఖ్య మరియు వెన్నుల సంఖ్య గింజల సంఖ్య ను పరిశీలించి ఎన్‌ఎల్ఆర్ 3648 రకం సంతృప్తికరంగా ఉన్న దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిఏ సిహెచ్‌ఎస్ లక్ష్మీ ౖ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు కుర్చీలు వితరణ



బుచ్చి మార్చి 11 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రామచంద్రాపుర లో ఉన్న గురుకుల పాఠశాలకు టిడిపినాయకులు, ప్రభుత్వ వైద్యశాల డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి కుర్చీలు వితరణ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గురుకుల పాఠశాల అద్యాపక బృందం, పిల్లల తల్లిదండ్రులకోరిక మీదట ఈ కుర్చీలు బహుకరిస్తున్నట్లు తెలిపారు. 50 కుర్చీలు కావాలని కోరగా ప్రస్తుతం 25 కుర్చీలు ఇవ్వడం జరిగిందని మిగిలినవి రెండు రోజులలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆశయాలతో మేము కూడా ముందుకు వెళుతున్నామని కోదండరామిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన టిడిపినాయకులు సుమన్ ఉన్నారు.

## ఆదూరుపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు




చేజర్ల మార్చి 11 ప్రభాతవార్త : జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజక్టు డైరక్టర్ హేనా సుజన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా చేజర్ల మండలం ఆదూరుపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాంశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహిౖంచారు. సఖి -1 స్టాప్ సెంటర్ నుండి విచ్చేసిన శారదా మాట్లాడుతు పిల్లలకు చైల్డ్ మ్యారేజి ,పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. హెల్ప్‌లైన్ నంబర్లు గురించి 1098 ,181,112 తెలి పారు.బాల్య వివాహాలు చేసుకుంటే కలిగే నష్టాల గురించి వివరించారు. ఈకార్యక్రమానికి నెల్లూరు సఖివన్‌స్టాప్ సెంటర్ శారద,కేస్ వర్కర్ మెడికల్ లీలావతి,ప్రిన్సిఫల్ హెచ్ పద్మజా, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

చేజర్ల మార్చి 3 ప్రభాతవార్త రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు చేజర్ల మండలంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులందరు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి పిఎస్ హిమబిందు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్బంగా గతంలో మామూ దూరు పాతపాడు యనమదల రైతు సేవాల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఏడాది రైతుల అవసరాల మేరకు 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మాముదూరు,ఏటూరు,యనమదల ,చేజర్ల నాగుల వెల్లటూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియ జేశారు. మండలంలోని రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కిశోర బాలికలకు అవగాహన సదస్సు




కోట, మార్చి 11, ప్రభాతవార్త : కోట మండలం చిట్టేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సిడిపిఓ మునికుమారి ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోక్సో చట్టం, బాల్య వివాహాలు, బాలికా విద్య గురించి వివరించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి, నగ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం పోస్టర్ ఆవిష్కరణ



కోట, మార్చి 11, ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి లో ఈ నెల 14న జాతీయ స్థాయి సాంకేతిక సద స్సు నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి చెప్పా రు. బుధవారం జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ సింపోజియంలో పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించడానికి మంచి వేదికగా పేర్కొన్నారు. ఈ సింపోజియంలో పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, ఇతర సాంకే తిక పోటీలు ఉంటాయని చెప్పారు. ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, డీన్ డాక్టర్ ఎస్.సురేష్‌రెడ్డి, విభా గాధిపతి ఐ.ప్రభాకర్‌రెడ్డి, ఈవెంట్ కన్వీనర్ పి.రమేష్, కోఆర్డినేటర్లు ఎం.శంకరయ్య, వి.పార్థసారధి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు



కోట, మార్చి 11, ప్రభాతవార్త : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర భావిభారత పౌరులకు స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ ఆర్‌వి ఫౌండేషన్ ఛైర్మన్ ఎంబేటి వెంకట కృష్ణయ్య అన్నారు. బుధవారం కోట మండలంలోని గూడలి, ఊనుగుంటపాలెం, చిట్టేడు, కొత్తపాలెం, కొక్కుపాడు, వంజివాక, ఉత్తమనెల్లూరు, పెదగోవిందపల్లి, కోట బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో 8, 9 తరగతుల విద్యార్థులకు అంబేద్కర్ జీవితచరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. అణగారిన వర్గాల వారి హక్కుల కోసం పోరాడి రాజ్యాంగంలో వారి హక్కులను పొందుపరిచిన అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, చెన్నకేశవులు, మస్తానయ్య, అవినాష్, నాగరాజు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న పరామర్శలు



కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : కోవూరు మండలం కొత్తూరుకు చెందిన వైసీపీ నాయకుడు రాజేష్ కుమార్ తండ్రి చిన్నయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బుధవారం చిన్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, డీఎల్‌డీపీ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, నేతలు శ్రీధర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, చెంచురెడ్డి, మల్లికార్జున, జుబేర్, గయాజ్, సుబ్బరామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేడు వైయస్సార్ విగ్రహం వద్ద ఆవిర్బావ వేడుకలు

కొడవలూరు, మార్చి 11, ప్రభాతవార్త : మండలం నార్త్ రాజుపాలెం సెంటర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైకాపా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వైకాపా మండల అధ్యక్షులు చీమట శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు సర్వేపల్లి పరిశీలికులు వీరి చలపతి రావు హాజరవుతారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వదంతులతో రొయ్యల ముందస్తు కోతలు వద్దు - మత్స్యశాఖ సూచన



తోటపల్లి గూడూరు, మార్చి 11, ప్రభాతవార్త : మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సముద్ర ఆహార ఎగుమతులపై ప్రభావం ఉంటుందనే వార్తలతో రొయ్యల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మత్స్యశాఖ అధికారి ఏడీ చాంద్ భాషా తెలిపారు. వదంతులను నమ్మి ముందస్తుగా రొయ్యల కోతలు చేయకూడదని ఆయన సూచించారు. ప్రస్తుతం ఎగుమతులు సాధారణంగానే కొనసాగుతున్నాయని, కంటైనర్ల కొరత ఉందన్న ప్రచారం కూడా నిజం కాదని స్పష్టం చేశారు. రైతులు భయాందోళనలకు లోనై ఒకేసారి రొయ్యల కోతలు చేస్తే మార్కెట్లో అధిక సరఫరా ఏర్పడి ధరలు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల కల్చర్ కాలం పూర్తైన తర్వాతే కోతలు చేపట్టాలని, నిరాధార వార్తలు నమ్మకుండా ప్రశాంతంగా అక్వా కార్యకలాపాలు కొనసాగించాలని ఆయన కోరారు.

## వైఎస్ఆర్‌సిపి 16వ ఆవిర్భావ దినోత్సవం నేడే

ఆత్మకూరు, మార్చి 11, ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు పట్టణంలోని సత్రం సెంటర్‌వద్ద దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని కావున ఆత్మకూరు పట్టణ , రూరల్ వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు సత్రం సెంటర్ వద్ద జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు కోరారు.

## పంచాయతీలకు ట్రైసైకిళ్ళు పంపిణీ



అనంతసాగరం,మార్చి11,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో ట్రై సైకిళ్ళను పంచాయతీ కార్యదర్శులకరు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలోని 13గ్రామ పంచాయతీలకు 20ట్రై సైకిళ్ళను ఉపయోగించి గ్రీన్ అంబాసిడర్లు ద్వారా తడిచెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించి వానపాములతో సేంద్రీయ ఎరువులు తయారు చేసి గ్రామపంచాయతీల్లో కొంతవరకు ఆదాయ వనరులను పెంపందించడానికి కృషి చేయాలని పిడిఓలను కోరారు.ఎంపిపి పెయ్యల సంపూర్ణ, డిప్యూటీ ఎంపిడిఓ రామచంద్రయ్య, షాన్వాజ్ పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ



దగదర్తి, మార్చి 11, ప్రభాతవార్త : దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దగదర్తి మండల అభివృద్ధి అధికారి జి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి భాస్కర్‌లు పాల్గొని టీకాల పంపిణీ కార్యక్రమాని ప్రారంభించి ప్రసంగించారు. క్యాన్సర్ రహిత సమాజం కోసం బాలికలకు టీకాలు వేయించాలన్నారు. 14 ఏళ్ల బాలికలకు టీకాల పంపిణీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల, డాక్టర్ అలేఖ్యలు మాట్లాడుతూ భవిష్యత్తులో మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ హెచ్‌పీవీ టీకా ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి బాలికకు ఈ టీకా అందేలా చూడాలని పిలుపునిచ్చారు. కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్.కొండారెడ్డి,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్.చంద్రశేఖర్,హెల్త్ సూప ర్‌వైజర్ ఆర్.విజయమ్మ, స్టాఫ్ నర్సు,ఆరోగ్య కార్తలు రవీంద్రతో పాటు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేస్ట్ పిక్కర్స్‌పై అవగాహన



నెల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త -వైద్యం : నవజీవ్ సంస్థ నెల్లూరులో ఐటీడీఏ ప్రాజెక్టు పీఎంయు అధికారి కిరణ్ కుమార్, సిబ్బంది మస్తాన్, ప్రశాంత్, భషీర్ ఆధ్వర్యంలో నవజీవన్ సంస్థ సిబ్బందికి వివిధ ప్రభుత్వం పథకాలు వేస్ట్ పిక్కర్స్ కుటుంబాలకు ఏ విధంగా అందించగలము, ఈ పక్రియలో ఎదురయ్యే వివిధ సవాళ్ళ గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వేస్ట్ పిక్కర్స్ యానాదులు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళను కూలంకుశంగా చర్చించి వివిధ రకాల యాప్‌ల సహాయంతో ఏ స్థాయిలో సమస్యను ఏ విధంగా పరిష్కరించగలమో అన్న విషయాలు తెలియజేశారు.

## పదవ తరగతి ప్రశ్నా పత్రాలు వచ్చేశాయి

### - పోలీస్‌స్టేషన్‌లో భద్రపరచిన విద్యాశాఖ అధికారులు



కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : కోవూరు మండలంలో ఈ నెల 16 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి బుధవారం కట్టుదిట్టమైన భద్రత నడుమ పదవ తరగతి పరీక్షా పత్రాలు కోవూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ ప్రశ్నాపత్రాలకు రూట్ ఆఫీసర్‌గా వచ్చిన ముత్తుకూరు ఎంఈవో-2 సుందరం వాటిని పటిష్ట మైన బందోబస్తు మధ్య ట్రంక్ పెట్టెల్లో భద్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాలకు సంబంధించిన చీఫ్‌లు, సూపరింటెండెంట్‌లు హాజరయ్యారు.

## రాజ్యసభ్యుని నిధులతో 15 లక్షలు మంజూరు

## మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి



కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : వైసీపీ పార్టీ రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు.. మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి మీద ఉన్న అభిమానంతో కోవూరు నియోజకవర్గానికి ఆర్వో ప్లాంట్ నిమిత్తం 15 లక్షలు మంజూరు చేస్తూ ఈ మేరకు మంజూరు పత్రం అందజేశారు. కోవూరు మండలం పాటూరులోని ఉత్తర పల్లిపాలెంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు 7. 50 లక్షలు, బుచ్చిరెడ్డిపాలెం మండలం పంచేడు గ్రామం ఎన్ఎస్ఆర్ గిరిజన కాలనీలో ఆర్వో ప్లాంట్ కోసం 7.50 లక్షల నిధులు మంజూరు చేశారు. ఇందుకు రాజ్యసభ సభ్యులు గొల్లబాబురావుకు మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank Together we can
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) గూడూరు శాఖ, గూడూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

**అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు) దిగువ తెలిపిన రుణగ్రహీత చిట్టేటి సుబ్బరత్నమ్మ & చిట్టేటి శ్రీహరి మరియు గ్యారంటారు కె.వసంతరావు గారికి చెందిన ఆస్తులను సెక్యూర్డు క్రెడిటారుకు తనఖా/ఛార్జిలో వుంచి నిర్మితంగా అధీకృత అధికారి, గూడూరు శాఖ, కెనరాబ్యాంక్ వారికి తేది:15.05.2024 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయి వున్న రూ.24,63,677.60 పై లను+వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు స్వాధీనం చేసుకుని "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా వున్నదో అలానే" మరియు "అక్కడ ఏమి వున్నదో అదే" అనే పద్ధతిపై 26.03.2026 న వేలం వేయుటకు నిర్ణయించినారు. రిజర్వుధర, ధరావత్తు, స్థిరాస్తుల యొక్క పూర్తి వివరాలు దిగువ తెలుపబడమైనది.

స్థిరాస్తి వివరములు:- శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా - గూడూరు రిజిస్ట్రేషన్‌జిల్లా గూడూరు మండలం, - మిట్టాత్మకూరు గ్రామం మరియు మిట్టాత్మకూరు గ్రామ పంచాయతీ ఖాతానెం.834 లోని మెట్ట భూమి సర్వేనెం.243-4-ఎ లోని భూమి ఇస్తీర్ణం ఎ.1.35 సెంట్లు హద్దులు: తూర్పు: బంకపూరి వెంకటలక్ష్మి భూమి, పడమర: డొంక రోడ్డు, ఉత్తరం: యల్లా శ్రీనివాసులురెడ్డి భూమి, దక్షిణం: పల్లంరెడ్డి మస్తాన్‌రెడ్డి భూమి. ఈ హద్దుల మధ్య మెట్ట భూమి విస్తీర్ణం ఎ.1.35 సెంట్లు లేదా 0.540 హెక్టార్లు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు, ఛానల్ ద్వారా వచ్చు నీటిని పొందేందుకు హక్కు మరియు రాకపోకల హక్కులు.

రిజర్వు ధర : రూ.39,71,000.00 ధరావత్తు : రూ.3,98,000.00

ధరావతు సమర్పణకు ఆఖారు తేది & సమయం:24.03.2026సా.5.00గం॥లకు లేదా ఆలోపు. అమ్మకానికి సంబంధించిన పూర్తి నియమ నిబంధనలు కెనరాబ్యాంకు వారి వెబ్‌సైట్ www.canarabank.comలోని పొందుపరిచిన "ఈ-ఆక్షన్" అను లింక్‌ను పరిశీలించగలరు. లేదా సీనియర్ మేనేజర్, కెనరాబ్యాంక్, గూడూరు శాఖ, తిరుపతి, ఫోన్: +91 95022 27032 వారిని కార్యాలయ పనివేళలో సంప్రదించగలరు.

ప్రదేశం : తిరుపతి తేది: 09.03.2026 అధీకృత అధికారి, కెనరాబ్యాంక్

## పకృతి వ్యవసాయంతో పండిన ధాన్యంకు అధిక ఆదాయం



కొడవలూరు, మార్చి 11, ప్రభాతవార్త : మండల కేంద్రం సంఘమిత్ర కార్యాలయంలో పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన దాన్యం పై రైతులకు ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి కన్నయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం ను కొనుగోలు చేయుటకు నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్ సంస్థ రైతులకు 10% శాతం గిట్టుబాటు ధర కల్పించడానికి ముందు కొచ్చిందని వివరించారు. అదేవిధంగా పార్టిసిపేటరీ గ్యారెంటీ సిస్టమ్ సర్టిఫికేషన్ ఉన్నటువంటి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. కెమికల్ తో పండించిన ధాన్యం మార్కెట్ రేటు కన్నా పకృతి వ్యవసాయంతో పండించిన పంటకు మన సంస్థ అదనంగా 10% శాతం ధర కల్పిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీతేజ్, స్టేట్ మార్కెటింగ్ ప్రతినిధి క్రాంతి కుమార్,కోటేశ్వరరావు మరియు పకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 14 ఏళ్లు పూర్తయిన ఆడపిల్లలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలి



కోవూరు,మార్చి 10 ప్రభాతవార్త : 14 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్ల హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేయించుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ఉన్నత పాఠశాలలో బుధవారం 14 ఏళ్లు పూర్తయిన ఆడ పిల్లల కు హెచ్‌పీవీ వ్యాక్సిన్ చేపట్టే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించేందుకు గానూ ముందస్తుగా గాడ్ సిల్ ఫోర్ వ్యాక్సిన్‌ను ఒక డోసు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మూడు నెలల పాటు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా ఈ వ్యాక్సినేషన్ జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని ఆడపిల్లలు ఉపయోగించుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశాన్ని ఆడ పిల్లలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, సీహెచ్ఓఎస్ ప్రభావతి, వీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ ఇలియాజ్, హెచ్‌వీ విజయమ్మ, జి. రమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## చేజర్ల పరామర్శలు



కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు నాగరాజు కుమారుడు ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను బుధవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా పోతిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ పుల్లయ్య కుమారుడు ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి తన సానుభూతిని తెలిపారు.పార్టీ నాయకులు విజయ్, మురళీకృష్ణారెడ్డి,నరసింహ,గోపాల్,తదితరులు ఉన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు





కోవూరు,మార్చి 10 ప్రభాతవార్త : కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం సుబ్బరాజు మాట్లాడుతూ కోవూరు మండలానికి జిల్లా స్థాయిలో పొదుపు విషయంలో ఇక మంచి పేరు ఉందని, దానిని నిరంతరం కొనసాగించేలా పొదుపు మహిళలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఇటువంటి వేడుకల వలన మహిళల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ఆ దిశగా వీవోఏలు పొదుపు మహిళల్లో అవగాహన పెంచాలన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన మహిళల ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీస్థయిలో బహుమతులు పంపిణీ చేశారు. పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు రమ్య, కోశాధికారి ప్రియ, వెలుగు సీసీలు రాజశేఖర్, మురళి, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

**- ఆకట్టుకున్న కోలాటం**

సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలు చేపట్టిన కోలాటం కార్యక్రమాలు సభను అలరింపజేశాయి. పాటలకు లయబద్దంగా మహిళలు చేపట్టిన నృత్య కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## కిమ్స్ హాస్పిటల్‌లో నేషనల్ సేఫ్టీ డే అవగాహన కార్యక్రమం




నెల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త - వైద్యం నేషనల్ సేఫ్టీ డే 2026 లో భాగంగా బుధవారం కిమ్స్ హాస్పిల్ నెల్లూరు నందు మా డాక్టర్స్ బృందం హాస్పిటల్ సేఫ్టీ రోడ్ సేఫ్టీ , ఫైర్ సేఫ్టీ, ఎన్విరాన్‌మెంటల్ సేఫ్టీ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**హాస్పిటల్ సేఫ్టీ :** హాస్పిటల్‌లో రోగులు, సిబ్బంది భద్రతను నిర్ధారించడం, ఇన్ఫెక్షన్ కంట్రోల్(చేతులు శుభ్రం, స్టెరిలైజేషన్), మెడికేషన్ సేఫ్టీ(సరైన అడ్మినిస్ట్రేషన్, లేబులింగ్), ఎమర్జెన్సీ ప్రిపేర్‌నెస్(విపత్తు ప్రణాళికలు, కోడ్ బ్లూ), రోగి నిర్వహణ (పడిపోవడం నివారణ, రెస్ట్రైయింట్ ఉపయోగం).

**రోడ్ సేఫ్టీ :** రోడ్డు ప్రమాదాలను, గాయాలను నివారించడం, ట్రాఫిక్ నియమాలు(హెల్మెట్‌లు, సిట్ బెల్ట్‌లు, వేగ పరిమితులు), డ్రైవింగ్‌లో జాగ్రత్తలు (మొబైల్ ఉపయోగం నివారణ), వాహన నిర్వహణ (సాధారణ చెక్‌లు, సరైన లైటింగ్), పాదచారుల భద్రత(అవగాహన, నిర్దేశిత క్రాసింగ్‌లు).

**ఫైర్ సేఫ్టీ :** మంటలను నివారించడం, స్పందించడం, నివారణ(ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఇన్‌ఫ్లామబుల్ మెటీరియల్ స్టోరేజ్), గుర్తింపు (స్మోక్ అలారాలు, ఫైర్ డిటెక్టర్లు), స్పందన(ఎవాక్యుయేషన్ ప్లాన్‌లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు), సన్నద్ధత(సాధారణ డ్రిల్స్, శిక్షణ),

**ఎన్విరాన్‌మెంటల్ సేఫ్టీ :** పర్యావరణం, మానవ ఆరోగ్యాన్ని రక్షించడం, కాలుష్య నివారణ(వ్యర్థ నిర్వహణ; ఉద్గార నియంత్రణ), వనరుల పరిరక్షణ(నీరు, శక్తి భూమి), హజార్డ్స్ నిర్వహణ(కెమికల్ సేఫ్టీ, వ్యర్థ పారవేయడం), స్థిరత్వాన్ని ప్రోత్సహించడం(ఎకో- ఫ్రెండ్లీపద్ధతులు, గ్రీన్ స్పేస్‌లు) భద్రతను పెంపొందించడానికి హాస్పిటల్‌లో పని చేస్తున్నటువంటి సిబ్బందికి, పేషెంట్ అటెండర్లకు, ప్రజలకు అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సి తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మా వైద్యులు హెచ్ఓడీ- ఎమర్జెన్సీ డాక్టర్ వి.శివరామకృష్ణరెడ్డి, హెచ్ఓడీ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ వి.జగదీష్, సీనియర్ మైక్రో బయాలజిస్ట్ డాక్టర్ దీప్తి, యూరాలజిస్ట్ డాక్టర్ సీహెచ్ సురేష్ కుమార్‌రెడ్డి, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సంఘమిత్ర, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఏ.సన్నెస్ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మోహన సాయి రూప, న్యూరో ఫిజిషియన్ డాక్టర్ వి.అభినయ రెడ్డి, నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఆర్.భార్గవ్, పీడియాట్రిషన్ డాక్టర్ ఆర్.మురార్జి, పీడియాట్రిషన్ డాక్టర్ జి.హిమబిందు సాయి, నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఎం.వెంకట్ నవీన్, యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియలక్ష్మీ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ వంచి రీజనల్ సీఓఓ, మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

